# ఫలించని ఆదర్శాలు

**బ**స్సు వేగంగా పోతోంది. ఆనంద్ ఆలోచనలు అంతకన్న వేగంగా ముసురుతున్నాయి. అతను వెళ్ళబోయే ఊరు ఎలా ఉంటుందో ఊహించుకున్నాడు పట్నం లో బస్సులరొద, సైకిల్ రిక్షాల గంటలు, కారు హారన్స్ విని విని విసుగెత్తిపోయింది. ఎంతోమంది రచయితలు పుస్తకాల్లో పల్లె వాతావరణాన్ని చాల ఆదర్శవంతంగా వ్రాస్తారు. పచ్చని చేలు, చెరువు నీళ్ళతో నిండి యున్నపుడు గట్టు మీద కూర్చుని సాయంకాలంలో అస్తమించబోతున్న సూర్య భగవానుని బింబం చూస్తూంటే ఎంతో అహ్లాదకరంగా ఉంటుంది. ఈ విధంగా ఆలోచించుకుంటూ ఆనంద్ అప్రయత్నముగా జేబులోంచి సిగరెట్ ప్యాకెట్ తీసి సిగరెట్ ముట్టించబోయాడు. ఇంతలో ఎదురుగా "పొగ త్రాగరాదు" అని ఉన్నబోర్డు చూసి నిస్పృహతో ప్యాకెట్ ను జేబులోకి తోసివేశాడు.

ఆనంద్, తన కాలేజీ జీవితంలో ఎన్నోమార్లు స్టేజీ ఎక్కి పల్లెల బాగు చేయడంద్వారా కలిగే లాభాలు, ఉపన్యాసాలు ఇచ్చాడు. తనే స్వంతంగా బి.ఎస్.సి. (ఫైనల్) అయిపోతూనే పల్లెలో ఉద్యోగం కోసం బయలుదేరాడు. సాధ్యమయినంతవరకు జీవితాన్ని ఆదర్శవంతంగా గడపాలని అతని తాపత్రయం. అదే ఉద్దేశంతోనే కోరికోరి రామాపురం "ప్రయోగ వ్యవసాయ కేంద్రము"నకు డెమాన్‌స్ట్రేటరుగా వేయించుకున్నాడు అవన్నీ ఈ రోజు తన జీవితంలో సాధ్యము చేసుకోవాలని కలలు కంటున్నాడు. ఇతని ఆలోచనలు నిలువకనేబస్సు ఒక కుదుపుతో ఆగింది.

కండక్టర్ "రామాపురం దిగండి సార్" అని కేకేశాడు. ఆనంద్ బస్సు దిగి చుట్టు పక్కల చూశాడు.

కాస్త దూరం "టీ స్టాల్" అనబడే పాక కనుపించింది. ఆనంద్ హోల్డాల్ చేతితో పట్టుకుని ఆ వైపు నడిచాడు.

ఒక ముసలామె కూర్చుని టీ చేస్తూంది. "అవ్వా రామాపురం ఇక్కడికెంత దూరం" అని అడిగాడు

"రెండు మైళ్ళు బాబు" అంది. అక్కడ ఒక టీ తాగి సిగరెట్ ముట్టించి హోల్డాల్ భుజంమీద వేసుకుని నడువ సాగాడు. సాయం

**రెండవ బహుమతి రూ. 25/-**


**డి. సత్యసుబ్రహ్మణ్యం**

బి. ఏ. (మూడవ సంవత్సరం),
గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి,
అనంతపురం.

కాలంలో ఆరుగంటలకు ఊరుచేరుకున్నాడు.

ఊరి ముందరనే ఉన్న "ప్రయోగ వ్యవసాయ కేంద్రం" అన్న 'బోర్డు చూసి లోపలికెళ్లాడు. అక్కడ ముందున్న డెమాన్‌స్ట్రేటర్‌కు తనను పరిచయం చేసుకున్నాడు. అతని పేరు శ్రీరాములు. అతను చాల సంతోషంతో రిసీవ్ చేసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరు ఊరిలోకి వెళ్ళారు. శ్రీరాములు ఆనంద్‌ను గ్రామ కరణానికి, మునసబుకు పరిచయం చేశాడు. మరునాడు శ్రీరాములు ఆనంద్‌కు ఛార్జి ఇచ్చివేసి వెళ్ళిపోయాడు.

ఆ రోజు ఆదివారం. సాయంకాలం ఆనంద్ ఊరివేపుకు బయలుదేరాడు. దారిలో ఇద్దరు ముగ్గురు రైతులు నమస్కారం చేశారు. ఆనంద్ ఆఫీసులోనే ఒక రూమ్‌లో ఉంటున్నాడు. చావడిలో కూర్చుని ఉన్న మునసబు ఆనంద్‌ను ఆహ్వానించాడు. అవీ ఇవీ మాట్లాడి పోతుండగా కరణం ఎదురై ఇంటికి తీసుకెళ్ళి కాఫీ ఇచ్చాడు. ప్రతిదినం



ఒక పూట కరణం మరో పూట మున సబ్ ఇంట్లో భోజనం చేసేవాడు. ఆ రోజు "యూరియా బాగ్స్" సప్లయి వచ్చాయి. వాటిని చూసు కుని సాయంకాలం బయటి కెళ్లాడు. వస్తుండగా మునసబ్ ఎదురై 'ఆనంద్ గారూ! యూరియా వచ్చిందటగా మాకు కాస్త చూడండి" అని వెళ్ళిపోయాడు. కర ణం నోటినుండికూడ రాత్రి భోజనం చేసేటప్పుడు ఇదే మాట వచ్చింది.

మరునాడు ఆనంద్ ఎవరింటికీ భోజనానికి వెళ్ళకూడదనుకుని, రూములో కూర్చున్నాడు. మున సబ్ గారి అబ్బాయి రెండుమార్లు వచ్చాడు. ఆరోగ్యం 'బాగోలేదని చెప్పి పంపాడు. సాయంకాలం బస్సు దగ్గరకెళ్ళి నాన్నగారికి చీటీ వ్రాసి పంపాడు. మరునా డుదయాని

## చందాదార్లకు మనవి

పాత చందా దారులు తిరిగి చందా పైకం పంపే టప్పుడు మీ చందా నెంబరు, అడ్రసు వివరంగా వ్రాసి మాతో సహకరించ ప్రార్థన.

మేనేజరు, "జ్యోతి"

కల్లా ఆనంద్ ఇంట్లో పనిమనిషి స్టౌ, వంటకు కావలసిన సరంజామ తెచ్చి పడేశాడు. ఇలా పదునైదు రోజులు గడిచింది. కరణం, మున సబ్ ఇద్దరూ యూరియా విషయం హెచ్చరించారు. ఆనంద్ చెవిలో వేసుకోలేదు. యూరియా మూటలు పంచేటప్పుడు నిష్పక్ష పాతంగా అందరికీ అందేట్టు చేయాలను కున్నాడు.

మరునాడు "యూరియా" మనిషి కున్న భూములనుబట్టి ఇచ్చేటట్టు నిశ్చయించు కున్నాడు. ఆ విధం గాను ఊరిలో అందరికీ తెలిపాడు. ఆరోజు నుంచి యూరియా ఇష్యూ చేయడం మొదలు పెట్టాడు. కాస్సే పటికి మునసబ్. కరణాలు ఇద్దరూ వచ్చారు. ఒక్కొక్కరికి 15 మూటలు ఇవ్వాలని అడిగారు. ఆనంద్ ఇవ్వ నన్నాడు.

ఆనంద్ మాటలు విని వారికి కోపం వచ్చింది. మరునాడు కరణం పట్నం వెళ్ళాడు. ఆరోజు ఆనంద్‌కు రిజిస్టరు కవర్ వచ్చింది. అది చించి చూశాడు. అందులోనున్న ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ అతన్ని వెక్కిరిస్తూ కని పించాయి

***